**విలేఖర్లు కావలెను**
జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి ఇన్ఛార్జ్లు, మండల రిపోర్టర్లు కావలెను.
**సంప్రదించ వలసిన నెంబర్:**
7095999737,9908103501

PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:08 ఎడిటర్: రాపోలు లింగస్వామి 08 -09 -2026 మంగళవారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00

## ఎస్సీ, ఎస్టీ కమిషన్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

అసెంబ్లీ బయట బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు జరిగిన అవ మానంపై పార్టీ ఎమ్మెల్యేలు కోవలక్ష్మీ, విజయుడు,మాణిక్ రావు,అనిల్ జాదవ్ బషీర్ బాగ్‌లో ఎస్సీ,ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. మేం శాసనసభ సమావేశాలకు హాజరయ్యేందుకు వెళ్తున్నసమయంలో పోలీసులు మా పట్ల అను చితంగా ప్రవర్తించడమే కాకుండా దుర్భాషలాడుతూ శారీరకంగా దాడికి పాల్ప డ్డాడు. కేవలం మాపై జరి గిన దాడిగా కాదు.ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గంపై జరిగిన దాడిగా భావిస్తున్నా మని ఎమ్మెల్యేలు ఫిర్యాదు లో పేర్కొన్నారు.ఈ మేరకు ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు ఎమ్మెల్యేలు వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ బయట ఎమ్మెల్యేలకు జరిగిన అవమానంపై సమగ్ర విచారణ చేపట్టాలని వారు డిమాండ్ చేశారు.

## అసెంబ్లీ గేటు వద్ద ఉద్రిక్తత..

**కేటీఆర్, హరీశ్ రావు అరెస్ట్**
**పోలీసులపై చేయి చేసుకున్న ఎమ్మెల్సీలు**
**పోలీసులపై కేటీఆర్, తాత మధు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేయి చేసుకున్న దృశ్యాలు**



తెలంగాణ అసెంబ్లీ వద్ద ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. గేటు వద్ద ఆందోళనకు దిగిన మాజీ మంత్రి కేటీఆర్,హరీశ్ రావులను పోలీసులు అరెస్ట్ చేశారు. సోమవారం ఉదయం గన్‌పార్క్ నుంచి ర్యాలీగా అసెంబ్లీ గేటు వద్దకు వచ్చిన బీఆర్ఎస్ నేతలు లోపలికి వెళ్లేందుకు యత్నించారు. అయితే వారిని సెక్యూరిటీ సిబ్బంది అడ్డుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ నేతలు నలుపు టీషర్టు ధరించి, ప్లకార్డులతో లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించారు. పోలీసులపై కేటీఆర్, తాత మధు, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి చేయి చేసుకున్న దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. వారిని పోలీసులు అడ్డుకోవడంతో.. ఇరువురికి మధ్య వాగ్వాదం తోపులాటకు దారి తీసింది. పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపై కూర్చుని బీఆర్ఎస్ నేతలు నిరసన వ్యక్తం చేశారు. దీంతో అసెంబ్లీ పరిసర ప్రాంతాల్లో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోవడంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. పెద్దఎత్తున మోహరించిన పోలీసులు.. మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు గులాబీ నేతలను అరెస్ట్ చేశారు. ఆపై వారిని తెలంగాణ భవన్‌కు తరలిస్తున్నారు. బీఆర్ఎస్ నేతల నిరసనలతో అసెంబ్లీ వద్ద హైటెన్షన్ వాతావరణం నెలకొంది..

## తాత మధు వ్యాఖ్యలు బాధాకరం




హైదరాబాద్: ఎమ్మెల్సీ తాత మధు చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ అన్నారు. శాసనసభలో మంత్రి సీతక్క కన్నీళ్లు పెట్టుకోవడం తనను తీవ్రంగా కలిచివేసిందని తెలిపారు. సీతక్క మాట్లాడు తున్న సమయంలో తనకు తెలియకుండానే కన్నీళ్లు వచ్చాయని పేర్కొన్నారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ నిర్వ హించిన చిట్‌చాట్ లో పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సీతక్క తనకు ఐదేళ్లుగా రాఖీ కడుతున్నారని చెప్పుకొచ్చారు.ఎమ్మెల్సీ తాత మధు వ్యాఖ్యల అం శాన్ని శాసనసభలో చర్చించి తీర్మానం చేయనున్నట్లు స్పీకర్ గడ్డం ప్రసాద్ తెలిపారు. అనంతరం ఆ తీర్మానాన్ని కౌన్సిల్‌కు పంపుతామని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు.

# అసెంబ్లీ దగ్గర బీఆర్ఎస్ నేతల తీరుపై సీఎం సీరియస్




అసెంబ్లీ దగ్గర బీఆర్ఎస్ నేతలు వ్యవహరించిన తీరుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో తన ఛాంబర్‌లో కాంగ్రెస్ పార్టీ నేతలతో ఈ విషయంపై సీఎం చర్చించారు. రేవంత్‌రెడ్డితో భేటీకి మంత్రులు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. బీఆర్ఎస్ నేతలు వ్యవహరించిన తీరుపై ముఖ్యమంత్రి సీరియస్ అయ్యారు. అలాగే, బీఆర్ఎస్ పార్టీ ఆందోళన సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధు వ్యవహరించిన తీరుపై సీఎం ఆరా తీశారు. పోలీసులు, స్పీకర్‌పై చేసిన వ్యాఖ్యల వీడియోలను ముఖ్యమంత్రి పరిశీలించారు. ఈ నేపథ్యంలో మధుపై చర్యలు తీసుకోవాలని శాసన మండలి చైర్మన్‌ను సీఎం రేవంత్‌రెడ్డి కోరినట్లు సమాచారం.

## ఆదిలాబాద్‌లో మాజీ మంత్రి జోగు రామన్న అరెస్టు

ఆదిలాబాద్ : బీఆర్ఎస్ ఎమ్మెల్యేల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆదిలాబాద్ పట్టణంలోని నిర్మల్, ఆదిలాబాద్ రహదారిపై మాజీ మంత్రి జోగు రామన్న ఆధ్వర్యంలో బీఆర్ఎస్ శ్రేణులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు.ఈ సందర్భంగా మాజీ మంత్రి జోగు రామన్నను పోలీసులు అరెస్టు చేయడానికి ప్రయత్నం చేయగా



బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అడ్డుకున్నారు. దీంతో ఇరు వర్గాల మధ్య తోపులాట జరిగి ఉద్రిక్తత చోటుచేసుకుంది.మాజీ మంత్రిని అరెస్టు చేసిన పోలీసులు వాహనంలో తరలిస్తుండగా బీఆర్ఎస్



కార్యకర్తలు వాహనానికి అడ్డుగా నిలిచారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు బీఆర్ఎస్ కార్యకర్తలను పక్కకు జరిపి వాహనాన్ని ముందుకు తీసుకుపోతుండగా మరో పలుమార్లు అడ్డుకున్నారు.మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నిరసన తెలుపుతుంటే వారిపై దౌర్జన్యం చేయ డం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంతవరకు బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు కొనసాగుతాయని వెల్లడించారు.

## మా మహిళా నాయకురాళ్లపై దాడి



ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీకి వెళ్లాం. చట్టసభల్లో చర్చలు జరగాలి లేదా నిరసనలు తెలపాలి.రాహుల్ గాంధీతరహానే మేం కూడా సభలో నిరసన తెలపాలి. ముఖ్యమంత్రి మాట్లాడినట్టు మేమేం అనలేదు.నికృష్టమైన భాషలో మాట్లాడలేదు.అన్‌పార్లమెంటరీ పదాలు లేవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.100 రోజులన్నారు. 1000 రోజుల మీ నిష్ఫల పరిపాలన.. ఏంటీ ఎందుకు హామీలు అమలు చేయలేదని ప్రశ్నిస్తూ ఇవాళ శాసనసభలో అడుగుపెట్టేందుకు మేమంతా ముందుకు పోయినం. ఆశ్చర్యకరమైన విషయమేమంటే మా అక్కలు ముగ్గురు శాసనసభ్యురాళ్లు, సీనియర్ నాయకులు గతంలో మంత్రులుగా పని చేసినవాళ్లు.. జిల్లా పరిషత్ చైర్మన్‌గా కూడా కోవ లక్ష్మి పనిచేశా రు. సహాయ మంత్రి [illegible] పనిచేశారు.అపారమైన అనుభవం, అపారమైన సామాజిక స్పృహ, రాజకీయంలో ఎత్తు పల్లాలు, జీవితంలో ఎత్తుపల్లాలు ఎన్నో చూసిన అనుభవజ్ఞులు వాళ్లు.వాళ్లు నిజానికి సబితాఇంద్రారెడ్డి,సునీతా లక్ష్మారెడ్డి రాజకీయ ప్రస్థానం చూస్తే వారిని అజాత శత్రువులుగా గుర్తిస్తారు.ఇద్దరూ కూడా చాలా చాలా సౌమ్యంగా మాట్లాడే మృదుబాషులు. అట్లాంటి మా ఇద్దరు ఆడబిడ్డలను ఈ రోజు ఈ ముఖ్యమంత్రి ఆయన పోలీసు బలగం ఎంత దుర్మార్గంగా ఎంత కిరాతకంగా వ్యవహారం చేసిందో మొత్తం రాష్ట్రం చూసింది.. మొత్తం దేశం చూసిందన్నారు..

## బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవద్దు..

బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవద్దని రాష్ట్ర డీజీపీకి హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. అలాగే బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్లఅనుచి తంగా ప్రవర్తించిన పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ దేశించింది. బీఆర్ఎస్ ఎమ్మె ల్యే, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దాఖలు చేసి నలంచ్ మోషన్ పిటిషన్ విచా రించిన హైకోర్టు ఈ అంశంపై పూర్తి నివేదిక అందజేయాలనిఆదేశిస్తూ, కేసును రెండు వారా లకు వాయిదా వేసింది.కాగా,సోమవారం కాంగ్రెస్ 1000రోజుల పాలన వైఫల్యాన్ని నిరసిస్తూ నల్ల టీషర్టులతో అసెంబ్లీకి వచ్చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల మధ్య తోపులాట జరిగింది. మహిళా



ఎమ్మెల్యేలు అని చూడా కూండా జుట్టు పట్టి, చీరలాగిఅమానవీయంగా ప్రర్తించారు.పోలీసుల తీరును నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన చేపట్టాయి.

# ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తేలేత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలి

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 07:గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తేలేత్తకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జీహెచ్‌యంసీ చార్మినార్ జోన్ జోనల్ కన్నం సత్యనారాయణ అధికారులను ఆదేశించారు.జోనల్



కమిషనర్ సత్యనారాయణ సోమవారం భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి సభ్యులు, పోలీస్, ట్రాఫిక్,పలు విభాగాల అధికారులతో కలిసి పలు ప్రాంతాల్లో పర్యటించారు.ఉప్పుగూడ ఆర్‌యూ బీ, కందికల్ గేట్, ఛత్రినాక, లాల్ దర్వాజా, గౌలిపురా, లాల్ దర్వాజా మోడ్, శాలిబండ,చార్మినార్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల కు తీసుకుంటున్న ఏర్పాట్లపై అధికారులతో ఆరా తీశారు.ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ సత్యనారాయణ మాట్లాడుతూ రానున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రధాన ప్రాంతాల్లో ఉత్సవ సమితి సభ్యులతో పర్యటించామన్నారు. ఈ పర్యటనలో సమదృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకుంటామన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రజలకు ఎలాంటి సమస్యలు తేలేత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టమన్నారు.పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులతో ఇబ్బందులు రాకుండా చూడాలని అధికారులకు సూచించామన్నారు. గణపతి విగ్రహాలు మండపాలకు తరలించే క్రమంలో ప్రధాన రోడ్లపై సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. పారిశుద్ధ నిర్వాణపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు చెత్తను తరలించాలన్నారు. గణేష్ నవరాత్రులతో పాటు బాలాపూర్ నుంచి కందికల్ గేట్, ఛత్రినాక, లాల్ దర్వాజా,శాలిబండ చార్మినార్,పత్తార్ గట్టి, మదీనా,నయా ఫుల్ ప్రాంతాల్లో కొనసాగే ప్రధాన శోభయాత్రకు ఎలాంటి సమస్యలు రాకుండా చెట్ల కొమ్మల తొలగింపు, వీధి దీపాల మరమ్మత్తు పనులు కొనసాగుతున్నాయన్నారు. అన్ని విభాగాల సమన్వయంతో గణేష్ యాక్షన్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ పర్యటనలో మాజీ కార్పొరేటర్ ఆలే జితేంద్ర, భాగ్యనగర్ గణేష్ ఉత్సవా సమితి కార్యదర్శి కౌడి మహేందర్, సభ్యులు రూప్ రాజ్, రాజేశ్వర్, ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ ఇందిరా బాయి, ఈఈ యాదగిరి, ఎలక్ట్రికల్ డి ఈ సత్యనారాయణ రెడ్డి, శానిటేషన్ డిఈలు రంజిత్ కుమార్, మహమ్మద్ యూనుస్, టౌన్ ప్లానింగ్, శాంతి భద్రత, ట్రాఫిక్ పోలీసులు, అధికారులు, రాంకీ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగుల వితరణ

**విద్యార్థులు విద్యకు దూరం కాకూడదనే లక్ష్యంతో 'హ్యాండ్స్ టుగెదర్ ఫౌండేషన్' సేవా కార్యక్రమం**



అబ్దుల్లాపూర్ మెట్టు, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 07:పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ వారిలో విద్యాభ్యాసంపై ఆసక్తిని పెంపొందించేందుకు హ్యాండ్స్ టుగెదర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనాజ్‌పూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులను వితరణ చేశారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ స్థాపకుడు మహేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులు ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర కారణాలతో విద్యకు దూరం కాకుండా చూడడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులకు అవసరమైన సహాయాన్ని అందిస్తూ వారి చదువుకు ప్రోత్సాహం కల్పించేందుకు తమ వంతు కృషి కొనసాగిస్తామని అన్నారు.విద్యార్థులు చదువులో ముందుండేలా ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకుని వారిని ప్రోత్సహించాలని మహేందర్ కోరారు. విద్యార్థులకు అవసరమైన ప్రోత్సాహం, సహకారం లభిస్తే వారు ఉన్నత లక్ష్యాలను సాధించగలరని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పవనకుమారి, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రెడ్డి, లావణ్య, వెంకటేష్ గౌడ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు స్కూల్ బ్యాగులను అందించిన హ్యాండ్స్ టుగెదర్ ఫౌండేషన్ ప్రతినిధులకు పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

# కోతులారంలో ఘనంగా బోనాల పండుగ

**ప్రతి ఇంటి నుంచి బోనమెత్తి అమ్మవారికి ప్రత్యేక పూజలు.. పండుగ శోభతో కళకళలాడిన గ్రామం**

మునుగోడు, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 07:మునుగోడు మండలం కోతులారం గ్రామంలో ఆదివారం బోనాల పండుగను గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల పండుగను పురస్కరించుకుని గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలను ఎత్తుకుని అమ్మవారికి సమర్పించారు.ఉదయం నుంచే గ్రామంలో పండుగ సందడి నెలకొంది. మహిళలు నూతన వస్త్రాలు ధరించి, ప్రత్యేకంగా



అలంకరించిన బోనాలను తలపై పెట్టుకుని భక్తిశ్రద్ధలతో గ్రామ దేవాలయాలకు తరలివెళ్లారు. అమ్మవారికి బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.బోనాల పండుగ సందర్భంగా గ్రామంలోని దేవాలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ఆలయాల్లో ప్రత్యేక పూజలు, మొక్కులు నిర్వహించడంతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. గ్రామంలోని ప్రతి వీధిలో బోనాల సందడి కనిపించింది.గ్రామ ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో కోతులారం గ్రామం భక్తి పారవశ్యంతో పాటు పండుగ



వాతావరణంతో కళకళలాడింది. మహిళలు, యువత, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని బోనాల పండుగను విజయవంతం చేశారు.ప్రతి ఇంటి నుంచి బోనం తీసుకురావడం ద్వారా గ్రామ ప్రజలు తమ సంప్రదాయాన్ని, ఐక్యతను చాటుకున్నారు. పండుగ



సందర్భంగా గ్రామంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గ్రామ పెద్దలు, యువత సహకరించారు.

# అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలంటే దండోరా ఉద్యమం కొనసాగాలి

ఎల్ బీ నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి, సెప్టెంబర్ 07:అట్టడుగు వర్గాలకు న్యాయం జరగాలంటే దండోరా ఉద్యమం కొనసాగాలని ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ అన్నారు. ఆదివారం కొత్తపేట కమ్యూనిటీ హాల్‌లో ఎమ్ఎస్పి సీనియర్ నాయకులు బత్తిని సుధాకర్ మాదిగ అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పి అనుబంధ విభాగాల సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాల నూతన కమిటీల ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇంచార్జి కొమ్ము రాజశేఖర్ మాదిగ స్వాగత ఉపన్యాసం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ మాట్లాడుతూ సమాజంలో నెలకొన్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అసమానతలను రూపుమాపి సమానత్వాన్ని సాధించడమే ఎమ్మార్పీఎస్ ప్రధాన ఆశయమని,



అట్టడుగు వర్గాలకు న్యాయం లభించాలంటే దండోరా ఉద్యమం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని అన్నారు. ఎమ్ఎస్పి సీనియర్ నాయకులు బత్తిని సుధాకర్ మాదిగ అధ్యక్షతన పీడిత,అణగారిన వర్గాల గొంతుకగా ఎమ్మార్పీఎస్ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతోందన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన కోసం ప్రారంభమైన ఉద్యమం తన పరిధిని విస్తరించుకొని అనేక సామాజిక సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసిందని తెలిపారు. ఎమ్మార్పీఎస్ పోరాటాల ఫలితంగానే ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు, ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్లు,మనిషికి ఆరు కిలోల బియ్యం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందుతున్నాయని ఆయన పేర్కొన్నారు.అణగారిన వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలంటే ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.అస్తిత్వం,ఆత్మగౌరవం,హక్కుల సాధన కోసం సాగుతున్న ఉద్యమంలో చదువుకున్న యువత పెద్ద సంఖ్యలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. యువతరం ఉద్యమంలోకి వచ్చి సమాజ హితం కోసం పనిచేయాలని కోరారు.మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 32 ఏళ్లుగా దండోరా ఉద్యమం లక్షలాది మందిని కదిలించే బలమైన సామాజిక ఉద్యమంగా కొనసాగుతోందని అన్నారు.దేశంలో అనేక కుల ఉద్యమాలు పుట్టుకొచ్చినా లక్ష్య సాధన వరకు కొనసాగలేకపోయాయని,అయితే ఎమ్మార్పీఎస్ మాత్రం సజీవంగా నిలిచి తన లక్ష్య సాధన దిశగా ముందుకు సాగుతోందన్నారు. ప్రస్తుతం ప్రజా సమస్యలను గుర్తించి బలమైన ప్రజా పోరాటాలను నిర్మిస్తూ, దోపిడీ,వివక్ష, పీడన,అసమానతలు లేని నూతన సమాజ నిర్మాణం కోసం ఉద్యమం కొనసాగుతోందని తెలిపారు.అనంతరం సరూర్‌నగర్, హయత్‌నగర్ మండలాలకు ఎమ్మార్పీఎస్, ఎమ్ఎస్పి నూతన కమిటీలను ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ సరూర్‌నగర్ మండల కమిటీ అధ్యక్షులుగా ఆగుపోగు సునీల్ కుమార్ మాదిగ, అధికార ప్రతినిధిగా సూరిగిరి బీషన్న మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ధర్మారపు సైదులు మాదిగ, ఉపాధ్యక్షులుగా కమ్మలపల్లి శ్రీధర్, గడామూరు సుమన్,కోశాధికారిగా పల్లెర్ల నాగరాజు. ఎమ్ఎస్పి సరూర్‌నగర్ మండల కమిటీఅధ్యక్షులుగా గండికోట భీమారాజు వడ్డెర,అధికార ప్రతినిధిగా దేరంగుల క్రాంతి కుమార్, మాదిగ ప్రధాన కార్యదర్శిగా ఆకుపోగు మౌలాలి, మాదిగ యాచారం లక్ష్మి నర్సయ్య, మాదిగఉపాధ్యక్షులుగా గోవి శివ,కోశాధికారిగా మంద నర్సింహా,కార్యదర్శిగా రేపల్లె లోకేష్, ఎమ్మార్పీఎస్ హయత్‌నగర్ మండల కమిటీఅధ్యక్షులుగా కొమ్ము శివ మాదిగ,అధికార ప్రతినిధిగా కొంగరి జానకి రామ్ మాదిగ, ప్రధాన కార్యదర్శులుగా ఇరుగు వినయ్ కుమార్ మాదిగ, ఇరుగు లింగరాజు మాదిగ, ఉపాధ్యక్షులుగా కొమ్ము మల్లేష్ మాదిగ, దుబ్బాక సతీష్ మాదిగ, ఎమ్ఎస్పి హయత్‌నగర్ మండల కమిటీ అధ్యక్షులుగా కొంగరి నవీన్ మాదిగ, అధికార ప్రతినిధిగా ఇరుగు సుధాకార్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఇరుగు సురేష్ మాదిగ, ఉపాధ్యక్షులుగా జొన్నం ఆదమ్ మాదిగ, ఇరుగు సుధాకర్ మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎస్పి ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జి యర్ర రవీందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ కో-ఇంచార్జి సతీష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డి. ప్రకాష్ మాదిగ, ఎమ్ఎస్పి సీనియర్ నాయకులు హేమంత్ గుప్తా, చంపాపేట డివిజన్ నాయకులు ఎమ్ఎస్పి డివిజన్ ఇంచార్జి మల్లెపోగు రాజు మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకుడు నర్సింగ్ రావు మాదిగ నరసింహ మాదిగ మంద నరసింహ (దేవ) మాదిగ రవి మాదిగ చిరంజీవి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత హేతుబద్ధత లేదు

**- మాలలకు అన్యాయం చేయకండి**
**- న్యాయం చేసి సంక్షేమానికి నిధులు ఇవ్వండి**
**- త్వరలో పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్ర**
**- మారాలంతా ఏకమై పోరాటాన్ని ఉధృతం చేయాలి**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):ఎస్సీల శాస్త్రీయబద్ధ పునర్ వర్గీకరణ రోస్టర్ పాయింట్ల పెంపుకై పల్లె పల్లెకు మాలల చైతన్య యాత్రను నిర్వహించనున్నామని టిఈఏఎం రాష్ట్ర గౌరవ సలహాదారులు సలాకుల శంకర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్, శనగ వెంకటేశ్వర్లు, కన్వీనర్ దాసరి రమేష్ లు తెలిపారు. సోమవారం చుంచుపల్లిలో గల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అత్యవసర సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా జరిపిన ఎస్సీ వర్గీకరణలో శాస్త్రీయత హేతుబద్ధత లేదని రోస్టర్ పాయింట్లలో కూడా మాలలకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. మాలలకు జరిగిన ఈ అన్యాయాన్ని మాలల చైతన్య యాత్ర ద్వారా పల్లె పల్లెకు వాడవాడకు వెళ్లి రాష్ట్రవ్యాప్తంగా మాలలను జాగృతం చేసి మన వాణిని అసెంబ్లీ సెక్రటరీ ఏట్ సాక్షిగా దిక్కులు పిక్కటిల్లేటట్లుగా వినిపించి వర్గీకరణలో మాల జాతికి న్యాయం జరిగేంత వరకు ఈ పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఏకపక్షంగా ఒక వర్గానికి మేలు కలగడానికి అత్యుత్సాహంతో మన రాష్ట్ర ప్రభుత్వం మాల జాతికి చేసిన అన్యాయాన్నిఒక కార్యాచరణ ప్రణాళిక బద్ధమైన ప్రజాస్వామిక బద్ధమైన చైతన్య యాత్రల ద్వారా పరిపాలకుల కళ్ళు తెరిపించి మాల జాతి భవిష్యత్ తరాలకు విద్యా ఉద్యోగ ఉపాధి అవకాశాలల్లో మాల జాతికి న్యాయం జరిగేంత వరకు, మాలల సంక్షేమం అభివృద్ధి ఐక్యతలే ఎజెండాగా ఈ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. తొలుత రెండు ఉమ్మడి జిల్లాలలో గల 43 మండలాలను పూర్తి చేసినాక రాష్ట్రవ్యాప్తంగా జరుపుతామని భావ సారుప్యత గల అందరు మంత్రులను ఎమ్మెల్యేలను కలిసి వినతి పత్రాలు సమర్పిస్తామని ఈ మాల చైతన్య యాత్ర యొక్క కార్యాచరణ ప్రణాళికను షెడ్యూల్ ను త్వరలో విడుదల చేస్తామని తెలిపారు. ఈ మా న్యాయపరమైన పోరాటానికి అభ్యుదయవాదులు ప్రజాస్వామికవాదులు సామాజిక



చైతన్యవాదులు మంత్రులు ఎమ్మెల్యేలు మిగతా ప్రజా ప్రతినిధులు మహిళా విద్యార్థి యువజన సంఘాలు రాజకీయాలకతీతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.సంఘీభావాన్ని తెలిపి ఈ మహా యజ్ఞంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ అత్యవసర సమావేశానికిరాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్ అధ్యక్షత వహించారు. సమావేశంలో రాష్ట్ర గౌరవ సలహాదారులు సలాకుల శంకర్, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్,శనగ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్ లతోపాటు కో కన్వీనర్లు బూర్గుల కరుణాకర్, శెట్టి కమలాకర్, సంఘ నాయకులు గద్దం వెంకటేశ్వర్లు తలారి కిషోర్ బాబు, డి.సుధాకర్, తమ్మల్ల జోష్, మద్దాల మహేష్, ఉల్లోజు వెంకటరమణ, ఉల్లోజు ప్రియదర్శిని, సూరం వరప్రసాద్, రవి, మద్దెల ఆదర్శ్, రాజేశ్వరరావులతోపాటు ప్రచార కార్యదర్శులు శనగల లక్ష్మణ్, రహీం తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలి

**420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను నెరవేర్చాలి**
**ఎల్.బి.నగర్ నియోజకవర్గ భారాస నాయకుల డిమాండ్**




ఎల్ బి నగర్, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,సెప్టెంబర్ 7: కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 420 హామీలు, 13 డిక్లరేషన్లు, 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని ఎల్.బి.నగర్ నియోజకవర్గానికి చెందిన భారాస నాయకులు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలన్నింటినీ అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటికీ అనేక హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోందని వారు విమర్శించారు.ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు దక్కాల్సిన ప్రయోజనాలను అందించాలని కోరుతూ సోమవారం సరూర్‌నగర్ ఎం.ఆర్.ఓ.కు భారాస నాయకులు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం, తులం బంగారం తదితర హామీలను అమలు చేయాలని కోరారు. రైతులకు రైతు భరోసా, ప్రతి పంటకు బోనస్, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.రైతు కూలీల సంక్షేమానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అర్హులైన నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి అందించడంతో పాటు ఉద్యోగాల భర్తీ, జాబ్ క్యాలెండర్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు.విద్యార్థులకు విద్యా భరోసా కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని కోరారు. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, బీడీ కార్మికులకు హామీ ఇచ్చిన మేరకు పెంచిన పెన్షన్లు అందించాలని అన్నారు.ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేసి, ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, విద్యార్థులు, యువత, రైతులు తదితర వర్గాలకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు.అలాగే గ్రామాలు, పట్టణాల్లో నెలకొన్న పారిశుధ్య సమస్యలు, మౌలిక వసతుల లోపాలను వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయడం సరికాదని, కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎన్నికల హామీలన్నింటినీ అమలు చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు కొప్పుల విఠల్ రెడ్డి, జిట్ట రాజశేఖర్ రెడ్డి, భవాని ప్రవీణ్ కుమార్, పద్మానాయక్, సాగర్ రెడ్డి, జిన్నారం విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు చిరంజీవి, వరప్రసాద్ రెడ్డి, సత్యంచారి, శ్రీశైలం యాదవ్, రాజిరెడ్డి, తోట మహేష్ యాదవ్, జక్కిడి మల్లారెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నేతలను అడ్డుకోవడంపై నిరసన

**కర్మన్‌ఘాట్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించిన నాయకులు, కార్యకర్తలు**

రంగారెడ్డి జిల్లా, జ్యోతి ప్రభంజనం, సెప్టెంబర్ 7: బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి వెళ్లకుండా పోలీసులతో అడ్డుకున్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ ఎల్‌బీనగర్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కర్మన్‌ఘాట్ చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ప్రతిపక్షానికి కీలక పాత్ర ఉందని, ప్రజల తరఫున తమ సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించే ప్రతిపక్ష ప్రజాప్రతినిధులను అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ప్రతిపక్ష నేతల గొంతుకను అణచివేసే వైఖరిని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే విడనాడాలని, ప్రజాస్వామ్య హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించే హక్కును హరించే ప్రయత్నాలను సహించబోమని స్పష్టం చేశారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను అసెంబ్లీకి స్వేచ్ఛగా హాజరయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని నాయకులు డిమాండ్ చేశారు.ఈ నిరసనలో ఎల్‌బీనగర్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఫీజు బకాయిల కోసం 'అసెంబ్లీ ముట్టడి'

**బీజేపీ కార్యకర్తల అరెస్టులను తీవ్రంగా ఖండించిన మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి**

హైదరాబాద్,జ్యోతి ప్రభంజనం,సెప్టెంబర్ 7: తెలంగాణ రాష్ట్రంలో నిరుపేద విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ, బీజేవైఎం ఆధ్వర్యంలో చేపట్టిన 'ఫీజు బకాయి?బీజేపీ లడాయి' కార్యక్రమంలో భాగంగా సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ నిరసన కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి పాల్గొని విద్యార్థుల సమస్యలపై ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా తప్పుబట్టారు. రాష్ట్రంలో సుమారు రూ.15 వేల కోట్ల మేర ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు పెండింగ్‌లో ఉండటంతో లక్షలాది మంది నిరుపేద విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. బకాయిలు విడుదల కాకపోవడంతో పలు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపించారు.విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా ఆందోళన చేస్తున్న బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని లచ్చి రెడ్డి తీవ్రంగా ఖండించారు. నిరసనలో పాల్గొన్న లచ్చి రెడ్డితో పాటు పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అరెస్టు చేసి ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు.ఈ సందర్భంగా లచ్చి రెడ్డి మాట్లాడుతూ అరెస్టులతో మా గొంతును నొక్కలేరు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు, పెండింగ్ ఫీజు బకాయిలను పూర్తిగా విడుదల చేసే వరకు మా పోరాటం ఆగదు. ప్రజాస్వామ్య బద్ధంగా చేపట్టే ఆందోళనలను పోలీసు బలగాలతో అణచివేయాలని చూడటం దుర్మార్గమని అన్నారు.బీజేపీ నాయకులు, కార్యకర్తల అక్రమ అరెస్టులను పార్టీ శ్రేణులు తీవ్రంగా ఖండించాయి. అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయడంతో పాటు విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ శ్రీధర్ రావు, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రావుతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూపాయి ఆడే ఆటలు

ఈ ప్రపంచంలో రూపాయి చేసే విన్యాసాలు
అది ఆడే ఆటలు అన్నీ ఇన్నీ కావు



మనిషిని ఆడిస్తుందిఅదే మనిషిని ఓడిస్తుంది
తలుచుకుంటే గెలిపిస్తుంది
రూపాయి ఉంటే చుట్టూ బంధాలు పెరుగుతాయి
రూపాయి లేకుంటే మనుషులే దూరమవుతారు
డబ్బు ఉంటే మాటకు విలువ పెరుగుతుంది
డబ్బు లేకుంటే నిజం కూడా నిశ్శబ్దమవుతుంది
రూపాయి కోసం మనిషి పరుగులు పెడతాడు
ఆ పరుగులో ఎన్నో విలువలు మరిచిపోతాడు
ఆస్తి కోసం ఆప్యాయతను తాకట్టు పెడతాడు
అధికారం కోసం ఆత్మగౌరవాన్ని అమ్ముకుంటాడు
రూపాయి చేతిలో ఉంటే రాజులా బ్రతుకుతాడు
అదే రూపాయి చేజారితే బిక్షగాడిలా చూస్తారు
డబ్బు మనిషికి సౌకర్యాలు ఇవ్వగలదు
కానీ మనశ్శాంతిని కొనివ్వలేదు
భవనాలు కట్టించగలదు
కానీ గుండెల్లో గూడు కట్టలేదు
వైద్యం కొనగలదుకానీ ఆరోగ్యాన్ని హామీ ఇవ్వలేదు
మనుషులను కొనగలదు
కానీ నిజమైన ప్రేమను కొనలేకపోయింది
అందుకే రూపాయి అవసరమే కానీ
రూపాయికే మనిషి బానిస కాకూడదు.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# డబ్బు ఉప్పు లాంటిది

డబ్బు ఉప్పు లాంటిది
తప్పకుండా అది అవసరమే
కానీ... అవసరానికి మించి
కావాలనుకుంటే మాత్రం
జీవితం యొక్క రుచి దెబ్బతింటుంది
కడుపు నింపడానికి అన్నం కావాలి



అన్నానికి రుచికోసం ఉప్పు కావాలి
అలాగే జీవితానికి డబ్బు కావాలి
కానీ డబ్బే జీవితం అనుకుంటే
మనసుకు మాత్రం ఆకలి మిగులుతుంది
డబ్బు ఉంటే సౌకర్యాలు వస్తాయి
కానీ సంతోషం కొనలేం
డబ్బు ఉంటే ఇల్లు కట్టగలం
కానీ ఇంట్లో ఆప్యాయతను కట్టలేం
ధనం ఉంటే మంచం కొనగలం
కానీ ప్రశాంతమైన నిద్రను కొనలేం
డబ్బు కోసం పరుగెత్తే కాళ్లు
ఒకరోజు ఆగిపోవాల్సిందే
దాచిన సంపద అంతా మిగిలి
నామనతో పాటు వచ్చే దేమీ లేదు
మనిషిగా సంపాదించిన పేరు మాత్రమే మిగులుతుంది
అందుకే డబ్బును సంపాదించు
కానీ డబ్బుకు నిన్ను అమ్ముకోకు
అవసరాన్ని తీర్చేంత ఉంచుకో
అత్యాశను పెంచేంత కాదు
జీవితాన్ని ఆస్వాదించు... డబ్బును కాదు.

రచన : కె.మురళీమోహన్ రాజు, నెల్లూరు.చరవాణి : 9866179385

# ప్రజావాణి వినతులకు సత్వర పరిష్కారం చూపాలి

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): ప్రజల నుంచి స్వీకరించే ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అంకిత్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ప్రజల నుంచి వినతులు ఫిర్యాదులను స్వీకరించారు. భూ సంబంధిత సమస్యలు, రెవెన్యూ అంశాలు సంక్షేమ పథకాలు ఉపాధి పింఛన్లు గృహాలు మౌలిక వసతులు సామాజిక భద్రత తదితర సమస్యలను ప్రజలు అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రజావాణి కార్యక్రమం ముఖ్యమైన వేదిక అని తెలిపారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతతో పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం జాప్యానికి తావివ్వరాదని స్పష్టం చేశారు.తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించాలని క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేస్తూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంతో పాటు మండల స్థాయిలోని ఎంపీడీవో కార్యాలయాల్లో కూడా ప్రజావాణి నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రజలు తమకు సమీపంలోని ఎంపీడీవో కార్యాలయంలో వినతులు సమర్పించి, స్థానిక స్థాయిలోనే సమస్యలకు పరిష్కారం పొందాలని సూచించారు. వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501,** PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**